## బీఆర్ఎస్‌లోకి మునగాల కాంగ్రెస్ కార్యకర్తలు

అలంపూర్, అక్టోబర్1: తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇటిక్యాల మండల మునుగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీలోకి చేరారు. పార్టీ గెలుపునకు సహకరిస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, అన్నివర్గాలకు అండగా ఉంటూ, అభివృద్ధి చేస్తోందన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాగుంట స్వామికి బంగారు వితరణ


ఆలయ అర్చకులకు బంగారం అందజేస్తున్న శ్రీనివాస్ దంపతులు

కేటీదొడ్డి, అక్టోబర్1: మండలంలోని వెంకటాపురంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామికి భక్తులు బంగారం వితరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గద్వాల పట్టణానికి చెందిన శ్రీదేవి, శ్రీనివాస్ అనే దంపతులు ఆదివారం పాగుంట వెంకన్న ఆలయానికి చేరుకుని, స్వామివారికి రెండు తులాల బంగారాన్ని సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గోపి, పెద్దలు శేషిరెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

గద్వాల రూరల్, అక్టోబర్1: జిల్లా కేంద్రంలోని స్థానిక నదిఅగ్రహారం వద్ద ఉన్న పీజీ కేంద్రం గద్వాల పాలమూరు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఆదివారం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అరవింద్, మంగళగిరి శ్రీనివాసులు, గోపీనాథ్ రాథోడ్, గణేశ్, రవికుమార్, రఫీ, రంగారెడ్డి, సుబ్రమణ్యం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్రమదానం


పాల్వాయిలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు

మల్దకల్, అక్టోబర్ 1: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మండలంలోని పాల్వాయి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన్ ఫర్ వన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆదివారం శ్రమదానం చేశారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్లు, గ్రామవీధులు, పరిసరాల్లో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివారెడ్డి, ఎంపీటీసీ యశోధ, ఉప సర్పంచ్ రంజిత్, గ్రామకార్యదర్శి అయ్యపురెడ్డి, మనోజ్‌కుమార్, రామరత్నం, జయంతుడు, లక్ష్మి, అంజి, హనుమన్న పాల్గొన్నారు.

## ధరూరు మండలంలో..

ధరూరు, అక్టోబర్ 1: మండలంలోని జాంపల్లి, అల్వాల్‌పాడులో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, వీధుల్లో శ్రమదానం చేశారు. గ్రామంలో ప్రతి వీధి, ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఆరోగ్యవంతంగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కృష్ణయ్య, సర్పంచ్‌లు గణపతి, వీరన్నగౌడ్, టీపీ అంకిత, సీసీ నవీన్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బీసన్న, అంగన్‌వాడీ టీచర్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ

గట్టు, అక్టోబర్ 1: హైదరాబాద్‌లో ఈనెల 6నుంచి జరగబోయే ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను గట్టు మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శేకర్, మండల అధ్యక్షుడు నర్సింహగౌడ్, ఉపాధ్యక్షులు కమ్మర్ వెంకటేశ్, ఫొటో గ్రాఫర్స్ సుధీర్‌కుమార్, త్యాగరాజ్, వీరేశ్, విశ్వనాథ్, శ్రీను, పోలన్న ఉన్నారు.

# సీఎం సహాయనిధి.. పేదలకు అండ


గంగాధర్‌శెట్టికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్, అక్టోబర్ 1: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో సీఎం సహాయనిధి పేదలకు అండగా నిలుస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మండల పరిధిలోని లింగనవాయి గ్రామానికి చెందిన గంగాధర్ శెట్టి అనారోగ్యం పాలయ్యాడు. వైద్యం ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకోగా సీఎం సహాయనిధి ద్వారా రూ.1.25లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును గంగాధర్‌శెట్టి ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను సీఎం సహాయనిధి ద్వారా సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నాడని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతి నిధులు, పార్టీ ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30యాక్ట్ అమలు

• ఎస్పీ సృజన

గద్వాలఅర్బన్, అక్టోబర్1: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం నుంచి ఈనెల 31వరకు జిల్లా వ్యాప్తంగా 30 యాక్ట్ అమలు చేయనున్నట్లు ఎస్పీ కె.సృజన ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 1861 పోలీస్‌చట్టం ప్రకారం 30నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో ఎస్పీ లేదా డీఎస్పీ స్థాయి అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగసభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని సూచించారు. అలాగే ఆయుధాలు, పేలుడు సామగ్రి, కర్రలు తదితర వస్తువులు తీసుకువెళ్లడం నిషేధమన్నారు. రోడ్లు, పబ్లిక్ స్థలాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధమని చెప్పారు. పెద్ద స్పీకర్ల ద్వారా సందేశాలు ఇవ్వడం, శబ్దాలు చేయడం నిషిద్ధమని అన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, పోలీసు అధికారుల అనుమతి లేకుండా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జోగులాంబ ఆలయం వద్ద..

అలంపూర్, అక్టోబర్ 1: సమాజ శ్రేయస్సు కోసం ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలంపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ సూచించారు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవ గార్బేజ్ ఫ్రీ ఇండియాలో భాగంగా తెలంగాణ టూరిజం, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జోగుళాంబ ఆలయ పరిసరాల్లో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కల తొలగింపు పనులను చేపట్టారు. కార్యక్రమంలో జోగుళాంబ ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ఈవో పురేందర్‌కుమార్, ఆలయ ధర్మకర్తలు నీలప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, టూరిజం గద్వాల మేనేజర్ అమరేందర్‌రెడ్డి, విక్రం, తిమ్మరాజు, ఆర్కియాలజి అధికారులు దాదా బాషా, మునీందర్ పాల్గొన్నారు.

**మానవపాడులో..**

మానవపాడు, అక్టోబర్1: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి మహేశ్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందితో కలిసి పాఠశాలను శుభ్రం చేశారు. పరిసరాలు ఊడ్చి, మొక్కలకు గుంతలు తవ్వారు. కలుపు తొలగించి, నీరుపోశారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్రాముడు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే స్వచ్ఛత సాకారం

వడ్డేపల్లి, అక్టోబర్1: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో అధికారులు నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది శ్రమదానం కార్యక్రమాన్ని ఎంపీడీవో రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టారు. రోడ్లను శుభ్రం చేశారు. జులెకల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో యువకులు పాల్గొని గ్రామ స్వచ్ఛత..మన బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో జులెకల్ ఉప సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.


వడ్డేపల్లిలో శ్రమదానం చేస్తున్న యువకులు, అధికారులు


గువ్వలదిన్నెలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు

## గువ్వలదిన్నెలో..

కేటీదొడ్డి, అక్టోబర్1: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మిర్జా హుస్సేన్‌బేగ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. గ్రామస్తులంతా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబండిలోనే వేయాలని కోరారు.

# ప్రజల సహకారంతోనే మార్పుసాధ్యం

అయిజ, అక్టోబర్ 1: పల్లెలు, పట్టణాల పరిశుభ్రతతోనే స్వచ్ఛతా హీ సేవ సాకారం అవుతుందని ఎంపీడీవో సాయిప్రకాశ్ అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో గాంధీ జయంతి, స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పల్లెల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా వీధులు, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతోనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా మారతాయన్నారు. పల్లెల్లో తడి, పొడిచెత్తను డంపింగ్‌యార్డుకు తరలించి, సేంద్రియ ఎరువును తయారు చేసి హరితహారం మొక్కలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నర్సింహారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.


అయిజ : కొత్తపల్లిలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు


గద్వాలలోని 28వ వార్డులో స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కేశవ్

# ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలి

గద్వాలటౌన్, అక్టోబర్ 1: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన రోడ్లను శుభ్రం చేశారు. అలాగే కాలనీ వాసులు, నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, అధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కళాశాలల్లో...**

జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీపతినాయుడు, సంపత్‌కుమార్ పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలల్లో చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.